## శబరినది వద్ద హెచ్చరిక ఫ్లెక్సీలను ఏర్పాటు చేసిన పోలీసులు



వి.ఆర్.పురం,ఏప్రిల్ 14, ప్రభాతవార్త మండలంలోని శబరినది వంతెన వద్ద మంగళవారం పోలీసులు ప్రమాదాల నివారణ కోసం, హెచ్చరిక ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. శబరినది వంతెనకు అతి సమీపంలోనే శబరి, గోదావరి నదుల సంగమమం ఉన్న విషయం తెలిసిందే. దీనికితోడు పోలవరం ప్రాజక్ట్ బ్యాక్ వాటర్ తో నీరు ఎక్కువ లోతుగా ఉంటుంది. దీంతో నదీ మార్గమంతా ప్రమాదభరితంగా ఉంది. ఈ విషయం తెలియక ఇటీవల మండలంలోని రాజుపేటకాలని గ్రామానికి చెందిన బొర్రా.శివ (19) అనే యువకుడు నదిలో స్నానానికి దిగి, నదీ ప్రవాహంలో గల్లంతయ్యాడు. ఇప్పటి వరకు సదరు యువకుడి జడసైతం తెలియలేదు. ఈ నేపద్యంలో వి.ఆర్.పురం ఎస్ఐ షేక్.సాదిక్ అటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. పాపికొండల విహార యాత్ర కొరకు వస్తున్న పర్యాటకులు, శబరి వంతెన వద్ద, నిర్లక్ష్యంగా సెల్ఫీలు దిగే ప్రయత్నాలు చేయవద్దని, అదే విధంగా వంతెన రైలింగ్ పై కూర్చోని, ప్రాణాలపైకి తెచ్చుకోవద్దని ఈ సందర్భంగా ఎస్ఐ సాదిక్ హెచ్చరించారు.

## అంబేద్కర్ అందరివాడు.. ఎంపిపి గోము వెంకటలక్ష్మి



రాజవొమ్మంగి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త సమాజంలో అన్ని వర్గాల అభ్యున్నతిని కోరుతూ ప్రపంచం లోనే అతి పెద్ద రాజ్యాంగాని రచించిన డా. బి. అంబేద్కర్ అందరివాడని రాజవొమ్మంగి ఎంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. మంగళవారం డా. బి. ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిపి జి. వెంకటలక్ష్మి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలను వేశారు. ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు. రాజవొమ్మంగి పంచాయితీ కార్యాలయం వద్ద మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు పూలమాలలను వేశారు. వైస్ ఎంపిపి జుర్రా రాజేశ్వరి, జాన్ బాబు, ఎంపిడిఓ యాదగిరేశ్వరరావు, తహసీల్దార్ ఏ. సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షులు ముప్పన కేశవ్, వైస్సార్సీపీ నాయకులు కనిగిరి దుర్గాప్రసాద్, పంచాయితీ కార్యదర్శి మల్లేశ్వరరావు, జే. ఏ. బి. సి బుజ్జి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. రాజవొమ్మంగి ఐసీడిఎస్ కార్యాలయం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి సూపర్ వైజర్ వీరయ్యమ్మ పూలమాలలు వేశారు. అంబేద్కర్ సెంటర్ వద్ద విగ్రహానికి కూడా వీరయ్యమ్మ పూలమాలలను వేశారు. అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు. జడ్డంగి గ్రామంలో డా. బొల్లెం వెంకటరమణ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలాలను వేశారు. రాయుడు భద్రం, శివశంకర్, నీలాద్రి సతీష్, పులిమెట్ల చంద్రశేఖర్, పాతర రమణ, పాల్గొన్నారు.

## వాడవాడలా అంబేద్కర్ కు ఘన నివాళి.



కాట్రేనికోన ఏప్రిల్ 14 (ప్రభాతవార్త)డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను కాట్రేనికోన మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వాడవాడలా అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించారు. కాట్రేనికోన గేటు సెంటర్‌లో గల అంబేద్కర్ నిలువెత్తు విగ్రహానికి మాల మహానాడు నాయకులు, కూటమి నాయకులు, వైకాపా నాయకుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో గల అంబేద్కర్ విగ్రహానికి ఎంపీపీ కోలాటి సత్యవతి సత్యం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాట్రేనికోన గ్రామపంచాయతీ ఆవరణలో ప్రత్యేక అధికారి, ఎంపీడీవో బి. రాజేశ్వర్ రావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేట్లపాలెం గ్రామంలో మాజీ సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కందికుప్ప బొజ్జవారిపేటలో సీఐ మోహన్ కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై అవినాష్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ అందరి వాడని, ఆయన కుల, మతాలకు అతీతంగా దేశంలోని అన్ని వర్గాల వారికి భారత రాజ్యాంగం ద్వారా అనేక హక్కులు కల్పించారని, అంబేద్కర్ సేవలు ఆదర్శనీయమని ఆయన సేవలను కొనియాడారు. ముఖ్యంగా మహిళల హక్కుల కోసం పోరాడారని తెలిపారు. ఆయన ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోలాటి సత్యవతి సత్యం, జెడ్పిటిసి సభ్యుడు నేల కిషోర్, చెల్లి సురేష్, విత్తనాల బుజ్జి, వాసంశెట్టి రాజేశ్వర రావు, పి ఎస్ ఎన్ రాజు నల్లా నరసింహమూర్తి, , విత్తనాల వెంకటరమణ, నాతి సత్య నారాయణ, ఉచ్చిల రవికుమార్, జంగా శ్రీనివాస్, ఏ. శ్రీను బాబు, ఎన్. శ్రీను, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు , శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో గ్రామ సభలే కీలకం




శంకవరం ఏప్రిల్ 14 ప్రభాతవార్త గ్రామ అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపకల్పనలో గ్రామ సభ నిర్వహణ కీలక పాత్ర పోషిస్తాయని కత్తిపూడి టిడిపి అధ్యక్షులు కేలంగి జనార్దన్ పేర్కొన్నారు. మండలం కత్తిపూడి లో మంగళవారం గ్రామ ప్రత్యేక అధికారి సూరిశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి వెంకటరమణ మాట్లాడుతూ గ్రామానికి అవసరమైన పనులను గుర్తించడంతోపాటు ఎలాంటి సమస్యలైనా గ్రామసభల్లో చర్చించవచ్చని , విజన్-2047 రూపకల్పనలో భాగంగా గ్రామ అవసరాలను గుర్తించి, భవిష్యత్తులో ఆ అంశాలకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రణాళిక రూపకల్పనకు అవసరమైన సలహాలు, సూచనలు తీసుకునేందుకు గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గ్రామ అధ్యక్షులు జనార్దన్ రావు మాట్లాడుతూ గ్రామ సభల్లో గ్రామాల్లో ఉన్న సమస్యల గుర్తింపు, అందుబాటులో ఉన్న వనరులను దృష్టిలో ఉంచుకుని సమాజానికి ఉపయోగపడే పనులతో పాటు వ్యక్తిగత అవసరాలైన స్వయం ఉపాధి, వ్యాపారాలకు అవసరమైన రుణ సదుపాయం కూడా చర్చించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మధు శేఖర్ స్వామి కీర్తి కుమార్ సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

## నేడు ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు

**ఫలితాలు ఎలా ఉన్నా పిల్లలకు తల్లిదండ్రులు ధైర్యం ఇవ్వండి:**

జగ్గంపేట ఏప్రిల్ 14 (ప్రభాతవార్త ) బుధవారం ఉదయం 10:30 నిమషాలకు గత నెలలో వ్రాసిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలు వెల్లడించనున్నారు,,, దయచేసి తల్లిదండ్రులకు తెలియజేయునది ఏమనగా విద్యార్థుల ఫలితం ఎలా ఉన్నా తల్లిదండ్రులుగా మీరు పిల్లలకు ధైర్యాన్ని ఇవ్వండి,,, ఎందుకంటే రంగం ఏదైనా గెలుపు ఓటములు సహజం ఆ విషయాన్ని పిల్లలకు తెలియజేయండి,,, నీకేం కాదు మేమున్నామని ధైర్యం ఇవ్వండి,,, ఓడిపోయిన గెలిచే అవకాశాలు మళ్లీ మళ్లీ వస్తూనే ఉంటాయి అన్న విషయాన్ని చెప్పండి,,, ఈ ఫలితాలలో అందరూ పాస్ అవ్వాలనే వ్రాస్తారు,,, తప్పు ఒప్పులను బట్టి పాస్ లేదా ఫెయిల్ అనేది ఉంటుంది,,, దయచేసి విద్యార్థిని, విద్యార్థులారా భగవంతుని ఆశీస్సులతో మంచి ఫలితాలను సాధించాలని,,, ఫలితం ఎలా ఉన్నా మళ్ళీ అవకాశం ఉందన్న విషయాన్ని గుర్తు చేసుకుని ధైర్యంగా నిలబడండి తల్లిదండ్రులు వారికి సరైన ధైర్యం ఇవ్వండి అని తెలియజేసుకుంటున్నాను ,, నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను పిల్లలకు మంచి జరగాలని మంచి భవిష్యత్తు ఉండాలని,,, ముందుగా మీ అందరికీ శుభాశీస్సులు శుభాభినందనలు తెలియజేస్తున్నానని ముసిరెడ్డి నాగేశ్వరరావు తెలియజేశారు.

# మూడు నెలలకే ముగిసిన మూడుముళ్ల బంధం..

- అంబేద్కర్ జయంతి వేడుకల్లో అపశృతి..
- మోటార్ సైకిల్ ఢీకొని యువకుడు మృతి..
- గంట వ్యవధిలో ప్రమాద కారకులను గుర్తించిన పోలీసులు..



అంబాజీపేట, ఏప్రిల్ 14, (ప్రభాతవార్త): వివాహం జరిగి మూడు నెలలు గడవక ముందే రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువడిలోకి చేరిన ఆ యువకుడి భార్య, బంధువులు రోధిస్తున్న తీరు పలువురుని కంటతడి పెట్టించింది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో సరదగా గడిపి, మోటారు సైకిల్ పై ఒంటరిగా వెళుతున్న ఆ యువకుడిని ఎదురుగా వస్తున్న మరో మోటారు సైకిల్ (స్కూటీ) రూపంలో మృత్యువు కబళించింది. అప్పటి వరకు తన తోటి స్నేహితులు, బంధువులతో ఆనందంగా గడిపి మరి కొద్ది నిముషాలకు ఇంటికి చేరుకుంటాడనుకున్న ఆ యువకుడిని స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ సమీపంలో మంగళవారం సాయంకాలం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృత్యువు కాటేసింది. అంబాజీపేట మండలం వాకలగరువు గ్రామం ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన ముత్తాబత్తుల నాగేంద్రబాబు (26) అమలాపురం రూరల్ మండలం బండారులంక మాదిగ సామాజిక వర్గానికి చెందిన సత్యను ప్రేమించి మూడు నెలల క్రితం కులాంతర వివాహం చేసుకున్నాడు. వివాహం అయ్యి పట్టుమని మూడు నెలలు గడవకుండానే పచ్చని కాపురంలో విషాదచ్ఛాయలు అలుముకున్నాయి. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ముత్తాబత్తుల నాగేంద్రబాబు తన మోటారు సైకిల్ పై అంబాజీపేట నుండి బండారులంక వైపు అత్తవారింటికి వెళుతున్నాడు. అమలాపురం శాంతి నగర్కు చెందిన నాగవరపు గిరి, ఎలిపే వీరేంద్రకుమార్, షేక్ నబీలు మోటారు సైకిల్పై అంబాజీపేట వైపు వస్తూ నాగేంద్రబాబును బలంగా ఢీ కొట్టారన్నారు. ప్రమాద స్థలంలోనే అపస్మారక స్థితికి చేరుకున్న నాగేంద్రబాబును పక్కకు తీసుకువెళ్లి సపర్యలు చేశారని స్థానికులు తెలిపారు. స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో వాహనం అక్కడకు చేరుకునే సరికి నాగేంద్రబాబు మృతి చెందాడన్నారు. దాంతో ప్రమాదానికి కారకులైన వారు అక్కడ నుండి పరారయ్యారన్నారు. పి.గన్నవరం సీఐ ఆర్.భీమరాజు,అంబాజీపేట, పి.గన్నవరం, నగరం ఎస్సైలు షేక్ సుభాని, బి.శివకృష్ణ కె. చైతన్యకుమార్లు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. స్కూటీతో నాగేంద్రబాబును బలంగా ఢీ కొట్టి పరారయ్యారని వారి ఆచూకి తెలుసుకుని వారిని వెంటనే అరెస్టు చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని మృతుని బంధువులు, స్నేహితులు డిమాండ్ చేశారు. దాంతో సీఐ భీమరాజు తన సిబ్బందితో సీసీ ఫుటేజ్లు, స్థానికులు తెలిపిన వివరాల ఆధారంగా ప్రమాదానికి కారకులైన వారిని గంట వ్యవధిలో చేధించి పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చారు. సీఐ భీమరాజు పర్యవేక్షణలో కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్సై సుభాని తెలిపారు. కాగా మృతుడు ప్రేమ వివాహం అయిన తరువాత నుంచి తన స్వగ్రామం వాకలగరువులో కాకుండా బండారు లంకలో అత్తవారింటిలో ఉంటున్నాడన్నారు. అప్పటి వరకు అందరితో సరదాగా గడిపిన నాగేంద్రబాబు మమ్మల్ని విడిచి అనంత లోకాలకు వెళ్లిపోయాడని బంధువులు, స్నేహితులు కన్నీరుమున్నీరయ్యారు. సంఘటనా స్థలానికి మృతుడి భార్య సత్య, ఆమె బంధువులు చేరుకుని రోధిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అమలాపురం తరలించారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు.



చింతూరు (దేవీపట్నం) ప్రభాతవార్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. మండల టీ. డి. పి అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు మాట్లాడుతూ, అన్ని పక్షాల హక్కులను పరిరక్షించడంలోనూ ఎంతో ప్రాధాన్యత కల్పించిన మహానుభావుడు డాక్టర్. బి. అర్. అంబేద్కర్ అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, గొప్ప రాజ్యాంగ నిర్మాత, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని,ఆయన అందించిన రిజర్వేషన్ ఫలాలు వల్లే ఈరోజు మనమందరం ఇంత స్వేచ్ఛగా ఉండగలుగుతున్నాం. అలాంటి మహనీయులను ఎల్లప్పుడూ జ్ఞప్తికి తెచ్చుకొని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సల్మాన్ రాజ్, బిజెపి మండల అధ్యక్షులు కారం రామన్న దొర, జనసేన మండల అధ్యక్షులు సారపు వెంకటరాయుడు, సొసైటీ అధ్యక్షులు మాగాపు బాబురావు, మాజీ మండల అధ్యక్షులు తైలం గంగాధర్, ముంద్రు మధుసూదన్ రావు, మరిశేట్ల వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ ముచ్చు వీర వెంకట సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శులు కీర్తి గంగరాజు, అయినాల వెంకటేశ్వర్లు, కొమరం దొరబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు రేలంగి రాంబాబు, జనసేన నాయకులు మట్ట నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



పి గన్నవరం ఏప్రిల్ 14 (ప్రభాత వార్త )మండలం ముంగండలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తు. పేద, బడుగు బలహీనవర్గాల శ్రేయస్సు, దేశ అభివృద్ధి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్. సమాజంలో అంటరానితనం నిర్మూలన, వివక్షపై అలుపెరుగని పోరాటం చేశారు. భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుంది. భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశానికి వారు అందించిన సేవలను స్మరించుకుందాం. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అతిరథ మహాశ్రయ నాయకులందరూ పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన విద్యార్థులు



రామచంద్రపురం,ఏప్రిల్ 14(ప్రభాతవార్త): స్థానిక శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు ట్రస్ట్ పక్కన గల సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థులు హెచ్ డబ్ల్యూఓ పి.ఏడుకొండలు ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డివిఎంసి మెంబరు కె. చిన్న అప్పారావు,పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి సిద్దు విచ్చేసారు. ఈ సందర్భంగా ఏడుకొండలు మాట్లాడుతూ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలు గురించి, భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర గురించి, అంటరానితనం రూపుమాపడంలో ఆయన ఎదుర్కొన్న ఆటుపోట్లు గురించి, షెడ్యూల్ కులాలు, నిమ్మల జాతుల ఉన్నతి కోసం అంబేద్కర్ చేసిన కృషిని గురించి విద్యార్థులకు చక్కగా వివరించారు. యువత అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ ఆయన ఆశయాల సాధనకు కృషి చేయవలసిన అవసరం ఉందని ఆయన ఉద్బోధించారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ హాస్టల్ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి



**కూనవరం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు కూనవరం మండలంలో ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల నందు, వివిధ కూడళ్ళ నందు, వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో , వివిధ సంఘాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. మండలంలోని చూచిరేవుల గూడెం స్వర్ణ గ్రామ కార్యాలయం నందు స్థానిక తహసిల్దార్ ధర్మేంద్ర, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని అన్ని స్వర్ణ గ్రామ కార్యాలయాల నందు గ్రామ సభలను నిర్వహించారు. కోతుల గుట్ట వద్దనున్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మహేష్ బాబు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాలలో ప్రముఖులు మాట్లాడారు. ఆయన వ్రాసిన రాజ్యాంగం, అందరికీ అన్ని రకాల హక్కులు అందుతున్నాయని, ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో వివిధ సంఘాల నాయకులు, వివిధ కార్యాలయాల సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల నాయకులు అనేకమంది పాల్గొని అంబేద్కర్ కు ఘన నివాళులర్పించారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కాంస్య విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన:



జగ్గంపేట ఏపీఎల్ 14 (ప్రభాతవార్త ) జగ్గంపేట అంబేద్కర్ నగర్ లో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో నిర్వహించి సహబంతి భోజనాలతో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ స్మారక మందిరం, కాంస్య విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ రాబోయే డిసెంబర్ లో అంబేద్కర్ వర్ధంతి నాటికి అంబేద్కర్ స్మారక మందిరం, కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడమే కాకుండా లైబ్రరీ కూడా ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుంది. ఈ భవనానికి మూడు లక్షల రూపాయలు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, గెద్దాడ సత్యవేణి, పాండ్రంగి రాంబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, అనుకుల శ్రీకాంత్, తూము కుమార్, వేములకొండ జోగారావు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి గణేష్, సాంబత్తుల చంద్రశేఖర్, తుమ్మల కిషోర్, సాంబత్తుల రాజేష్, అధిక సంఖ్యలో జై భీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



యు.కొత్తపల్లి, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త) : డాక్టర్ బీ.ఆర్. అంబేద్కరు జయంతి వేడుకలను మంగళవారం మండల పరిధిలో ఘనంగా నిర్వహించారు. గ్రామ సచివాలయాలలో ప్రత్యేకాధికారులు అంబేద్కరు చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, అంబేద్కరు అభిమానులు ఆయన గొప్పతనాన్ని, దేశానికి చేసిన సేవలను వివరించారు. వాకతిప్పలో ఉన్న అంబేద్కరు విగ్రహానికి వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ రావు చిన్నారావు, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు ఆనాల సుదర్శన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని పలు గ్రామాలలో ఉన్న అంబేద్కరు విగ్రహాలకు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు రావు అక్షయ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమాలలో జెఎస్పీ మండల ఉపాధ్యక్షుడు దుర్గాప్రసాద్, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. అమీనాబాదులో ఉన్న అంబేద్కరు విగ్రహానికి ఎస్సై వెంకటేష్, మాజీ సర్పంచి నక్కా మణికంఠ పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాగులపల్లిలో ఉన్న అంబేద్కరు విగ్రహానికి వైయస్సార్ సిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ వడిశెట్టి నారాయణరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పొన్నాడ శివారు మచ్చావారిపాలెంలో ఉన్న అంబేద్కరు విగ్రహానికి వైఎస్సార్ సీపీ రాష్ట్ర గ్రీవెన్ సెల్ కార్యదర్శి జ్యోతుల బాబులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## అగ్ని మాపక వార్షికోత్సవాలు ప్రారంభం

### పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్



అమలాపురం కలెక్టరేట్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త అగ్ని మాపక వార్షికోత్సవాలు ఈ నెల 14 మంగళవారం నుండి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్ని మాపక అధికారి ఎన్. పార్థ సారథి, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరెండెంట్ జి.అమర్ బాబు , ఎస్, నాగేశ్వరరావు స్టేషన్ ఫైర్ ఆఫీసర్, సిబ్బంది పాల్గొన్నారు.

## దూసరపాములో బంగారం చోరీ

రాజవొమ్మంగి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త దూసరపాము గ్రామంలో సోమవారం తెల్లవారుజామున తల్లిదండ్రులు ఇంటి వద్ద నిద్రిస్తున్న కోసిరెడ్డి భవాని అనే మహిళ మెడలో బంగారు తాడును చోరీ కాబడింది. దొంగ మెడలో ఉన్న తాడును చాకచక్యంగా చోరీ చేసాడు. చోరీ జరిగిన వెంటనే కుటుంబీకులు, గ్రామస్తులు గాలింపు చేసారు. 100 నెంబర్ కు పిర్యాదు చేసినట్లు తెలిపారు. రాజవొమ్మంగి పోలీసులకు పిర్యాదును ఇచ్చినట్లు రాజవొమ్మంగి ఎస్. ఐ. వెంకట్రావు తెలిపారు.

తూర్పుగోదావరి, కాకినాడ, పోలవరం. డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## ఆంధ్రా శబరిమలైలో ఘనంగా విషు పండుగ



శంఖవరం ఏప్రిల్ 14 ప్రభాతవార్త శంఖవరం మండలంలోని సిద్ధివారిపాలెంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న ఆంధ్రా శబరిమలైలో అయ్యప్ప స్వామివారి విషు పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. అయ్యప్ప స్వామి జన్మ దినోత్సవం పురస్కరించుకుని ఆలయ చైర్మన్ డాక్టర్ భూపతి కుసుమంచి శ్రీనివాసరావు గురుస్వామి ఆధ్వర్యంలో పూజాధికాలు గావించారు. ఆలయ ఆవరణలో వేకువ జాము నుండి వేద పండితుల మంత్రోచ్చారణలతో గణపతి పూజ, పుణ్యాహ వాచనం, స్వామివారి మూలవిరాట్‌కు పంచామృత అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం 18 మెట్లకు పూజ, శ్రీచక్ర స్నానం, సహస్రనామార్చన, పంచ హారతులు వంటి విశేష పూజలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆలయ ప్రాంగణాన్ని పలు రకాల పుష్పాలు, పత్రులతో అలంకరించగా, భక్తులు చేసిన అయ్యప్ప శరణు ఘోషతో అయ్యప్ప సన్నిధి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. విషు పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ప్రత్యేక అలంకరణలో దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని భక్తులు తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నిర్వాహకులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి, ఎటువంటి ఇబ్బందులు లేకుండా దర్శనం జరిగేలా చర్యలు చేపట్టారు. ఆలయ చైర్మన్ కుసుమంచి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఏడాది వలే విషు పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహించామని, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ వేడుకలు విజయవంతం కావడానికి సహకరించిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆలయ ఆవరణలో భారీ అన్న సమారాధన నిర్వహించి, వేలాది మంది భక్తులకు భోజనాలు వడ్డించారు. కార్యక్రమంలో పరిసర గ్రామాల నుండి వచ్చిన భక్తులు, అయ్యప్ప మాలధారులు, గురుస్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి



ఆత్రేయపురం,ఏప్రిల్, 14,(ప్రభాత వార్త ) భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న, డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ అధ్యక్షురాలు కుండా అన్నపూర్ణ, ఎంపిడిఓ, బి.కె.ఎస్.ఎస్.వెంకట రామన్, పరిపాలనాదికారి, వి.రామ స్వరూప్, లు ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షురాలు కుండా అన్నపూర్ణ మాట్లాడుతూ, “భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం. సమాన హక్కులు, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం ఎంతో గొప్పది. యువత అంబేద్కర్ ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని సమానత్వం, సోదరభావం కలిగిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ. బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ మాట్లాడుతూ, “డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమానత్వం, న్యాయం సామాజిక మార్పు కోసం చేసిన కృషి అమోఘం. ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శం. సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందాలంటే ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టాలి. రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి హక్కులు, అవకాశాలు కల్పించిన మహానుభావుడిని ఈ రోజు స్మరించుకోవడం గర్వకారణం అని తెలిపారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడి సిబ్బంది అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్‌కు నివాళి



సీతానగరం, ఏప్రిల్ 14, (ప్రభాతవార్త) : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. సీతానగరం బస్టాండ్ సెంటర్‌లో గంగాధర్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలో సిపిఐ (ఎంఎల్) పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు, గుర్రాల స్వామి, బిజెపి నాయకులు మట్టడి వెంకట రమణ, ఎస్సై వినయ ప్రతాప్, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు ఆర్.పాపారావు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సుమారు మూడు వేల మందికి మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిడిపి బంగారయ్య, దేశబత్తుల గంగాధర్, కొల్లి శ్రీను, పీతల పాపారావు, జామి రాంబాబు, పసలపూడి సత్తిబాబు, పలువురు ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకై మనం అందరం పనిచేయాలి

### జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి



కొత్తపేట, ఏప్రిల్14, (ప్రభాతవార్త) అంటరానితనం వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి అస్తిత్వ ఉద్యమాలకు దశ దిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ ఆశయసాధనకు కోసం మనమందరం పనిచేయాలని జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు స్థానిక రెడ్డప్ప వారి పేటలో అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు చిర్ల అభిమానులు పాల్గొన్నారు

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps